# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం | 6 మార్చి 2025 | ■ 10 పేజీలు



6

## ఫౌల్ట్రీఫాంలోని కోళ్లపై విషప్రయోగం

- 500 కోళ్లు మృతి - గిట్టనివారి పనేని రైతు ఆవేదన - ప్రభుత్వం ఆదుకోవాలని వినతి


8

# కంది రైతుపై.. దళారీ.. సవారీ..!

విక్రయానికి సిద్ధంగా కందులు, మరికొన్ని చోట్ల కోతకు వచ్చిన కంది పంట



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

■ పరేషాన్‌లో కంది రైతులు ■ పంట చేతికొచ్చిన దశలో.. పడిపోతున్న కంది ధరలు

■ ప్రభుత్వ మద్దతు ధర రూ.7550 ■ ప్రైవేటులో రూ.6,500- 6,800 వరకే

■ రెండు నెలల క్రితం వరకు 10వేల వరకు పలికిన ధర ■ ఎకరాకు 7 క్వింటాళ్ల వరకు దిగుబడులు

■ మిగతా కందులు ఎక్కడ అమ్మాలని రైతుల ప్రశ్న ■ ప్రభుత్వ కొర్రీలపై రైతుల ఆగ్రహం

■ పేరుకే కంది కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ■ వారమైనా సేకరణ ప్రారంభం కాలేదు ■ మార్కెట్‌లోనే రైతుల పడిగాపులు

కంది రైతులకు రంది పట్టుకుంది. పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులకు తిప్పలు తప్పడం లేదు. రైతులకు దన్నుగా నిలవాల్సిన ప్రభుత్వం పట్టించుకోనట్లుగా వ్యవహనిస్తున్నది. పంట సాగు మొదలు.. పంట అమ్మకం వరకు రైతులకు ఇబ్బందులే ఎదువుతున్నాయి. పంట పండించడం రైతుకు ఒక ఎత్తయితే.. ఆ పంటను అమ్ముకోవడానికి రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఆరుగాలం కష్టపడి పండించిన కంది పంట చేతికి వచ్చినా రైతులకు సంతోషం లేకుండా పోయింది. ప్రభుత్వం కొర్రీలు పెట్టి సేకరణను ఆలస్యం చేస్తుండడంతో రైతులకు పడిగాపులు తప్పడం లేదు. వారం పది రోజులుగా కొనుగోలు కేంద్రాల వద్దనే కంది రైతులు పడిగాపులు కాస్తున్నారు. ఈసారి ఎకరాకు 3.30 క్వింటాళ్ల వరకే కంది పంటను సేకరించాలని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఎకరాకు సరాసరిగా 6 నుంచి 8 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తున్నది. దీంతో మిగతా పంటను ఎక్కడ అమ్ముకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ తీరుపై రైతులు మండి పడుతున్నారు.


7

### స్థానిక సంస్థల ఎన్నికల్లో

# సత్తా చాటాలి

■ పదవుల కోసం పైరవీలు వద్దు

■ పని చేసేవారి వివరాలు తెప్పించుకుంటా

■ కష్టపడే వారికి న్యాయం జరుగుతుంది

■ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

■ పార్టీ అంశాలు బయట మాట్లాడితే వేటు

■ ఉమ్మడి జిల్లాస్థాయి సమీక్షా సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్

మీరు పదవుల కోసం పైరవీలు చేయాల్సిన అవసరం లేదు. పార్టీ కోసం కష్టపడుతున్న వారి వివరాలను నేనే స్వయంగా తెప్పించుకుంటాను. కచ్చితంగా న్యాయం చేస్తాను అని.. కాంగ్రెస్ నేతలకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ భరోసా ఇచ్చారు. బుధవారం గాంధీ భవన్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ నియోజకవర్గ నేతలతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేలా సమష్టిగా ముందుకు సాగాలని సూచించారు. సమావేశానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు రాథోడ్ బాపూరావు, రేఖానాయక్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, గజేందర్, పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ హాజరయ్యారు.



# ఇంటర్ పరీక్షలు షురూ

■ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా తొలి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం

■ పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ■ తొలి రోజు పలువురు విద్యార్థుల గైర్హాజరు

జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఆర్టీసీ బస్సులను సమయానుకూలంగా నడిపారు. దీంతో విద్యార్థులు సకాలంలోనే చేరుకున్నారు. మొదటిరోజు తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్ పరీక్షలు జరిగాయి. పరీక్షా కేంద్రాలను ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు సందర్శించారు.

### ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్టు తెచ్చి తీరుతాం

10లో

■ జోగురామన్న ఆదిలాబాద్‌కు చేసింది ఏమీ లేదు

■ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడడం విడ్డూరంగా ఉంది..

■ ఎన్నికల్లో మేము ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం..

■ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్





### మెరుగైన వైద్యం అందించడమే ధ్యేయం

■ సూపర్ స్పెషాలిటీ వైద్యం సద్వినియోగం చేసుకోవాలి

■ రిమ్స్ ఆస్పత్రిలో అరుదైన్య శస్త్ర చికిత్సలు విజయవంతం

■ రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్

### పట్టభద్రుల సీటూ

# కమలానిదే!

■ గ్రాడ్యుయేట్‌లోనూ బీజేపీ పార్టీ హవా

■ ఉత్కంఠ పోరులో అధిక ఓట్లతో గెలిచిన అంజిరెడ్డి

■ మూడు రోజులు సాగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

■ ముగ్గురికే 92.52శాతం ఓట్లు

■ ఉమ్మడి జిల్లాలో సంబరాలు జరుపుకున్న బీజేపీ శ్రేణులు

వివరాలు 8లో





## మాస్ కాపీయింగ్ జరగకుండా
# పకడ్బందీ చర్యలు తీసుకోవాలి
### ఇంటర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈ నెల 25వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆల్ఫోర్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొదటి రోజు జనరల్ పరీక్షకు 5 వేల 697 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 5 వేల 472 మంది, ఒకేషనల్ పరీక్షకు 668 మంది హాజరు కావలసి ఉండగా 606 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, త్రాగునీరు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, విద్యార్థుల పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళే సమయంలో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని మొబైల్, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించడం జరుగదని, ప్రతి పరీక్ష కేంద్రంలో అత్యవసర వైద్య సేవలు నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆయా రూట్లలో సమయానుసారంగా బస్సులు నడిపించడం జరుగుతుందని, పరీక్ష ప్రశ్నా పత్రాలు, జవాబు పత్రాలను బందోబస్తు మధ్య తరలించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచుతూ పరీక్ష సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు.

---

## తాగునీటి కోసం
# ఖాళీ బిందెలతో నిరసన
### ప్రజాసంఘాల నాయకులు మద్దతు



**ఆసిఫాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

తాగునీటి కోసం గిరిజనులు ఖాళీ బిందెలతో జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఆదివాసి సంఘాల నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రజా సంఘాల నాయకులు దుర్గం దినకర్, టీకానంద్, రాజేందర్, కృష్ణమాచారి, మాలశ్రీలు మాట్లాడుతూ.. జిల్లాలోని వాంకిడి మండలం అనోలి గ్రామానికి కొంతకాలంగా ఇంటింటికి నల్లా ద్వారా అందించే మిషన్ భగీరథ నీరు రాక సంవత్సరాలు గడుస్తుందని, కనీసం తాగేందుకు కూడా నీరు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ దృష్టికి, కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోవడంతో నిరసన తెలుపుతున్నట్లు వివరించారు. వేసవి కాలం ప్రారంభం కాకముందే పరిస్థితి ఇలా ఉంటే రానున్న రోజుల్లో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భగీరథ నీటిని అందించాలన్నారు. అంతకుముందుజిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

---

# విద్యార్థిని సకాలంలో సెంటర్‌కు చేర్చిన ఎస్సై

- పోలీసుల సేవలను కొనియాడిన స్థానికులు
- ముథోల్ ఎస్సై సంజీవ్‌కు అభినందనల వెల్లువ..




**ముథోల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

ఇంకా కొద్ది నిమిషాలే పరీక్షకు సమయం ఉంది.. దారి తప్పిపోయిన ఓ విద్యార్థిని గమనించిన ముథోల్ ఎస్సై సంజీవ్ వెంటే తన వాహనంలో సరైన సమయంలో పరీక్షా కేంద్రానికి చేర్చాడు దీంతో స్థానికులు, పేరెంట్స్ పోలీసుల సేవలను కొనియాడారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ఇంటర్ విద్యార్థి ప్రభుత్వం జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి వెళ్లాల్సి ఉండగా మరో పరీక్ష కేంద్రానికి వెళ్లడంతో ఈ విషయం తెలుసుకొని పరీక్ష కేంద్రానికి చేరటానికి పరుగులు పెట్టారు. దీన్ని గమనించిన ముథోల్ ఎస్సై సంజీవ్ తన పోలీస్ వాహనంలో పరీక్ష కేంద్రానికి విద్యార్థిని చేర్చి పరీక్ష రాసేలా చేశారు. దీంతో ఎస్సై చేసిన మంచి పనికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. ముథోల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు ఓ విద్యార్థి రాయాల్సింది. అయితే బుధవారం ఉదయం పొరపాటున గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రానికి వెళ్లాడు. తీరా అక్కడ వెళ్లేసరికి పరీక్ష కేంద్రం మార్పును గమనించడంతో వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విధ్యార్థి పరుగులు పెట్టారు. ఈ విషయాన్ని గమనించిన విధి నిర్వహణలో ఉన్న ఎస్సై సంజీవ్ వెంటనే విద్యార్థికి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తన పోలీస్ వాహనంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రానికి విద్యార్థిని సకాలంలో తీసుకు వచ్చారు. విద్యార్థికి సరైన సమయంలో పరీక్ష కేంద్రానికి ఎస్సై తీసుకురావడంతో విద్యార్థి పరీక్ష రాయగలిగాడు. దీంతో ఎస్సైకి స్థానిక నాయకులు, పలువురు అభినందించారు. విధి నిర్వహణతో పాటు విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పోలీస్ వాహనంలో విద్యార్థిని కేంద్రానికి చేరవేసిన ఎస్సైకి పలువురు అభినందనలు తెలిపారు.

---

# తపాలాపూర్ పోచమ్మ ఆలయంలో చోరీ



**జన్నారం, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

మండలంలోని తపాలపురం గ్రామంలో ఉన్న ఊర పోచమ్మ ఆలయంలో చోరీ జరిగింది. తలుపులను ఉండిని పగలగొట్టి అందులో ఉన్న దాదాపు రూ.5 వేలు ఎత్తుకెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ చోరీ మంగళవారం రాత్రి జరిగినట్లు గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జన్నారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు.

---



## తాగు నీటి ఎద్దడి లేకుండా
# చర్యలు తీసుకోవాలి

**కుభీర్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

వేసవి కాలంలో గ్రామంలో నీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని డిఎల్‌పిఓ సుదర్శన్ అన్నారు. బుధవారం కుభీర్ ఎంపీడీఓ కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామంలో ఉన్న మురికి కాలువలు, వీధి దీపాలతో పాటు ముక్యంగా వేసవి కాలంలో దృష్టిలో ఉంచుకొని గ్రామంలో ఉన్న ప్రజలకు నీటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు. అదే విదంగా ప్రతి గ్రామ పంచాయతీలో 100 శాతం ఇంటి పన్నులు వసూల్ చేసేలా చూడలని తెలిపారు. దింతో పాటు శనిటేషన్ పనులు ఎప్పటికప్పుడు పరిశీలించి గ్రామంలో చెత్త సేకరణ డంపింగ్ యార్డ్, నర్సరీ లో పెరుగుతున్న మొక్కలకు నీళ్లు పట్టేలా చూడాలని అన్నారు. ముక్యంగా కుభీర్ మేజర్ గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిషకించేందుకు పక్క గ్రామ పంచాయతీ కార్యదర్శిలు, సిబ్బంది పనులు చేపట్టేలా చూస్తామని అన్నారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి మోహన్ సింగ్ పంచాయతీ కార్యదర్శిలు తదితరులున్నారు.

---



## నాణ్యతతో ఇందిరమ్మ
# ఇళ్ల నిర్మాణం చేపట్టాలి
### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో సరైన నివాసం లేనటువంటి అర్హులైన నిరుపేద ప్రజలకు గూడు సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిర మహిళ నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలతో నిర్మించి ఇవ్వాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా మేస్త్రీలకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించి నేషనల్ అకాడమీ కన్స్ట్రక్షన్ ద్వారా మేస్త్రీ లకు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఇస్తున్న శిక్షణలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని మేస్త్రీలకు కిట్లను పంపిణీ చేశారు. గత సోమవారం నుండి వారం రోజుల పాటు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి మండలం నుండి ఇద్దరు మెస్త్రీలకు ఇస్తున్న శిక్షణలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నాణ్యతా ప్రమాణాలు పాటించి కట్టడానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇల్లు కట్టడంలో మేస్త్రీల ప్రాముఖ్యత చాలా ముఖ్యం అని సూచించారు. జిల్లాలో 17 గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నాణ్యతా ప్రమాణాలు పాటించి ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, మేస్త్రీ ల సహకారంతో కంప్లీట్ చేయడానికి అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్లపై సంబంధిత మండలాల అధికారులతో సమీక్ష నిర్వ హించారు. 17 మండలాల్లోని 17 గ్రామపంచాయతీలలో ఎంపికైన 2148 ఇండ్లకు మార్కింగ్ ను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మిగిలిన అన్ని గ్రామాల్లోని ఇండ్లకు సంబంధించిన వెరిఫికేషన్ ప్రక్రియను మార్చ్ 7 లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలన్నారు. 15 మంది అమరవీరుల కుటుంబాల అభిప్రాయం సేకరించగా వారి అభిప్రాయం మేరకు ముత్నూర్ గ్రామపంచాయతీ పరిధిలో నివాస స్థలాలను కేటాయించడం జరిగిందని, ఆ నివాస స్థలాల అభివృద్ధి పనులకు సంబంధించిన ఎస్టిమేట్ ను సిద్ధం చేయాలని హౌసింగ్ పీడీకి ఆదేశించారు. అలాగే సొంత గ్రామాల్లో ఇల్లు కట్టుకోవాలనుకునే వారి జాబితాను ఎంపీడీఓ లు సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్, తాగునీటి సౌకర్యం సత్వరం కల్పించాలని సంబంధిత ఎఅధికారులకు సూచించారు. నీటి ఎద్దడి ఉన్న ఏడు క్రిటికల్ మండలాలు అయిన ఆదిలాబాద్ రూరల్, బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, గాదిగూడ, నార్నూర్, సిరికొండ, ఉట్నూర్‌లలో చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సీఈఓ జితేందర్, హౌసింగ్ పీడీ, ఎంపీడీఓలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లాలో ప్రశాంతంగా
# మొదటి రోజు ఇంటర్ పరీక్షలు

**ఇంటర్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని శాంతి నగర్ ప్రభుత్వ బాల, బాలికల జూనియర్ కళాశాలలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరీక్షల తొలిరోజు అయిన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీ.సీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏ.ఎన్,ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. విద్యార్థుల హాజరు గురించి ఆరా తీశారు. సీసీ కెమెరా నిఘా నడుమ నిబంధనలకు అనుగుణంగానే పరీక్ష నిర్వహిస్తున్నారా? నిర్ణీత సమయంలో ప్రశ్న పత్రాలను తెరిచారా? లేదా? అని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి వసతి, ఏఎన్ఎం, టాయిలెట్స్ అందుబాటులో ఉన్నాయా అని గమనించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు జరిపించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పార దర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి పరశురాం, తదితరులున్నారు.

## ఎన్నికల కమిషనర్‌ను కలిసిన
# కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని సింగరేణి అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

# అవార్డు అందుకున్న సంతోష్

**సిర్పూర్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

మందమర్రిలో క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమి వారి ఆధ్వర్యంలో క్రేజీస్టార్ ఆఫ్ దిఇయర్ అవార్డును బుధవారం కుమ్రంభీం జిల్లాకు చెందిన నృత్య కళాకారుడు డొంగ్రే సంతోష్ అందుకున్నారు. ధూమ్‌ధాం వ్యవస్థాపకులు నాగరాజ్, మధు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భద్రతే షీ టీం ప్రధాన లక్ష్యం

**బెల్లంపల్లి, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

మహిళల భరోసా కోసం షీ టీంలు ప్రత్యేకంగా కృషి చేస్తున్నాయని షీ టీం మహిళా కానిస్టేబుల్ జ్యోతి అన్నారు. మహిళల భద్రత, మహిళా చట్టాలు, మహిళలపై వేధింపులు, ఆన్లైన్ మోసాలు, సెల్ఫోన్ నష్టాలపై బుధవారం బెల్లంపల్లిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయం విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మహిళలు, విద్యార్థినిల భద్రత కోసం ప్రతిరోజు బస్టాండ్లు, ప్రధాన చౌరస్తాలతో పాటు కళాశాలలు, జన సమీకరణ ప్రాంతాలలో నిఘా ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు. మహిళలు తమ వ్యక్తిగత ఫోటోలను డీపీలుగా పెట్టుకోవద్దని, మొబైల్ యాప్ లలో వచ్చే అనుమానాస్పద లింకులను ఓపెన్ చేసి చూడవద్దని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని ఆమె కోరారు. మహిళలను గాని, విద్యార్థినిలను గాని ఎవరైనా వేధిస్తే భయపడకుండా 6303923700 లేదా 100 డయల్ కు కాల్ చేసి సమస్యను తెలపాలని కోరారు.



సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ నెంబర్ 1930కి కాల్ చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్ల గురిజాల ఏఎస్ఐ మజార్ హుస్సేన్, బెల్లంపల్లి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ రజిత, సతీష్ పాల్గొన్నారు.

# బోథ్ ఎమ్మెల్యేను కలిసిన దుబార్‌పేట గ్రామస్థులు



**ఇచ్చోడ, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలంలోని దుబార్‌పేట గ్రామస్థులు బుధవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందిస్తూ త్వరలోనే మీ గ్రామాన్ని సందర్శిస్తానని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.



## ఆదిలాబాద్‌లో ప్రశాంతంగా
# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**మొదటి రోజు 660 మంది విద్యార్థుల గైర్హాజర్**

**ఆదిలాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఆర్టీసీ బస్సులను సమయానుకూలంగా నడిపారు. దీంతో విద్యార్థులు సకాలంలోనే చేరుకున్నారు. మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా 9814 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 9154 మంది పరీక్ష రాశారు. ఇందులో 660 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి తెలిపారు. మొదటిరోజు తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, అరబిక్ పరీక్షలు జరిగాయని పేర్కొన్నారు. కాగా ప్రభుత్వ జూనియర్ బాలికల, బాలుర కళాశాలతో పాటు ఇతర ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో కలెక్టర్ పరీక్షలను పరిశీలించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. ఎలక్ట్రానిక్ వాచీలు వంటి ఉపకరణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. అదే విధంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ కుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష పూర్తయిన వెంటనే ఆన్సర్ షీట్లు తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



# బాలికల సమగ్ర అభివృద్ధికి కృషి

**- జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్**
**- కేజీబీవీలో బేటి బచావో బేటి పడావో**

**ఆసిఫాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

బాలికల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు ఇదే సందర్భంలో బాలికలు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని అవి సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ అన్నారు. బుధవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా మహిళా, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో మహిళా సాధికారిక కేంద్రం సమన్వయకర్త శారద అధ్యక్షతన నిర్వహించిన భేటీ బచావో-భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే చదువులో రాణించాలని తెలిపారు. విద్యార్థినిలు యుక్త వయసు సమయంలో మరింత శుభ్రత పాటించాలని, శరీరం దృఢంగా, ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై ఏకాగ్రత ఉంటుందని, క్రీడారంగంలో సైతం రాణించాలని తెలిపారు. బాలికలను కాపాడుకోవడం, చదివించుకోవడంతో పాటు వారికి స్వేచ్ఛగా అన్ని రంగాలలో తోడ్పాటు అందించాలని తెలిపారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 10వ తేదీ వరకు జిల్లాలోని 40 ప్రభుత్వ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు,



ఆశ్రమ పాఠశాలలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ పాఠశాలలలో ప్రత్యేక బృందం ద్వారా ప్రేరణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. బాల్య వివాహాలను నిరోధించే దిశగా ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని, బాలికల చదువు కుటుంబానికి, దేశానికి ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ. నలంద, సుండిల్ల రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## జన్నారంలో ఇంటర్ పరీక్షలకు 19 మంది విద్యార్థుల గైర్హాజరు

**జన్నారం, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలో కేంద్రంలో నిర్వహించిన రెండు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల్లో మొత్తం 19 మంది గైరాజర్ అయినట్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని కరిమల జూనియర్ కళాశాలలో మొత్తం 129 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 121, పరీక్షలు రాయగా 8మంది గైరాజర్ అయ్యారన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 145 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 134 పరీక్షలు రాయగా 11 మంది గైరాజర్ అయినట్లు వారు తెలిపారు. అలాగే ఆయా పరీక్ష కేంద్రాలను మండల తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి తనిఖీ చేశారు. ఎస్ఐ రాజవర్ధన్ ఆధ్వర్యంలో పోలీసులు బందో బస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాయాలని సూచించారు.

## ముథోల్‌లో పరీక్షలు ప్రశాంతం

**ముథోల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరుకున్నారు. ముథోల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రంలో 329 మంది విద్యార్థులకు గాను 315మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 14మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చీఫ్ సూపర్డెంట్ ఎండీ మీరాజ్ మహిమూద్ తెలిపారు. అలాగే ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కేంద్రంలో 367 మంది విద్యార్థులకు గాను328 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 39 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు చిప్ సూపర్డెంట్ నరసింహ రెడ్డి తెలిపారు. ముథోల్ ఎస్సై సంజీవ్ ఆధ్వర్యంలో పోలీసులు పకడ్బందీ బందోబస్తు నిర్వహించారు.

## ఇచ్చోడ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

**ఇచ్చోడ, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అనిల్, శరణ్య, దీపిక, శ్రీయ మరియు శ్రీధర్ డాక్టర్ జే. అనిత అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కామర్స్ మార్గదర్శకత్వంలో ఐదు గిరిజన గ్రామాలను ఎంపిక చేసుకుని "గిరిజన మహిళల్లో డిజిటల్ లావాదేవీల ప్రభావం" అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యింది. బుధవారం ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో ప్రదర్శించి జేడీ రాజేందర్ సింగ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారు.



# కుమ్రంభీం జిల్లాలో మొదటిరోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

**పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు**



**ఆసిఫాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

ఇంటర్మీడియట్ పరీక్షలు మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిస్తాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు తెలుగు పరీక్ష జరగగా జిల్లా వ్యాప్తంగా 19 సెంటర్లలో పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు అధికారులు తెలిపారు.

**మొదటిరోజు 95శాతం హాజరు...**

ఇంటర్మీడియట్ పరీక్షలకు మొదటి రోజు జిల్లా వ్యాప్తంగా 95.11 శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిణి కళ్యాణి తెలిపారు. మొదటి సంవత్సరం మొత్తం 5076 మంది విద్యార్థులు ఉండగా, వీరిలో జనరల్ విద్యార్థులు 4283 మంది, ఒకేషనల్ విద్యార్థులు 793 ఉండగా, జనరల్ విద్యార్థులు 4100 మంది, ఒకేషనల్ విద్యార్థులు 728 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలకు 248 మంది గైర్హాజర్ కాగా, వీరిలో 183 మంది జనరల్ విద్యార్థులు, 65 మంది ఒకేషనల్ విద్యార్థులు ఉన్నారు.

**సెంటర్లు తనిఖీ చేసిన జిల్లా అధికారులు...**

ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాల సెంటర్‌ను జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పరిశీలించగా, పిటిజి కళాశాల సెంటర్‌ను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిని కళ్యాణిలు సందర్శించి అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా చూడాలని ఆదేశించారు.

**పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు...**

జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల వద్ద జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాలతో పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రాల్లోని గిరిజన బాలుర



కళాశాలలో ఏర్పాటుచేసిన సెంటర్ ను జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, స్థానిక సీఐ రవీందర్ తో పాటు, టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను లోనికి పంపించేటప్పుడు తనిఖీ చేసి ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ 163 అమల్లో ఉంటుందని, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రెబ్బెనకు చెందిన దేవర వినోద్‌కు క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్ అవార్డు



**రెబ్బెన, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలోని శ్రీ కనకదుర్గాదేవి స్వయంభు మహంకాళి ఆలయ ప్రధాన అర్చకుడు దేవర వినోద్‌కు క్రేజీ స్టార్ ఆఫ్ ద ఇయర్ అవార్డు రావడం తో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఆలయ ప్రధాన అర్చకుడిగా దేవుడి సేవ చేసుకుంటూ మరొకవైపు సమాజ సేవ చేస్తూ ప్రశంసలు మన్ననలు పొందుతున్నాడు. దేవర వినోద్ చేస్తున్న సేవలను గుర్తించిన క్రేజీ స్పోర్ట్స్, డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో క్రేజీ స్టార్ ఆఫ్ ద ఇయర్ అవార్డును మందమర్రి పట్టణంలో అందించారు. దేవర వినోద్‌కు చిన్నతనం నుంచి సామాజిక సేవలో పాల్గొనడం, ఆపదలో ఉన్న వారిని తనవంతు సహాయంగా ఉంటూ అండగా నిలుస్తున్నారు. ప్రతి సంవత్సరం వేసవికాలంలో అంబలి పంపిణీ చేయడం, ఆలయంలో ప్రతి ఆదివారం అన్నదానం చేస్తూ భక్తులతో పాటు ప్రశంసలు పొందుతున్నాడు. నిరుపేద కుటుంబాలకు చెందిన 13 జంటలకు సొంత ఖర్చులతో సామూహిక వివాహాలు చేసి అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు. ముఖ్యంగా కరోనా సమయంలో వేల కుటుంబాలకు సరిపడా నిత్యవసర వస్తువులు కూరగాయలు అందించడంతోపాటు అన్నదానాలు ఏర్పాటు చేసి ఆకలి తీర్చాడు. ప్రతి సంవత్సరం నిరుపేదలకు వృద్ధులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేయడం తోపాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, మందులు పంపిణీ చేయడం, ఉచిత పరీక్షలు, ఆపరేషన్లు, ఉచిత చర్మ, దంత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నాడు. గత పది సంవత్సరాలుగా నిరంతరం సామాజిక సేవలో పాల్గొంటున్న దేవర వినోద్‌కు పలు స్వచ్ఛంద సంస్థలు అవార్డులు అందించి సత్కరించాయి. అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అని భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలు అమ్మ దయతో చేస్తూనే ఉంటానన్నారు.

## వంద శాతం పన్ను వసూలు పూర్తి చేయాలి






**నిర్మల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

ఇంటి పన్ను వసూలు వంద శాతం పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ, వాణిజ్య పన్ను వసూలు, శానిటేషన్ తదితర అంశాలపై మున్సిపల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాలలో వాణిజ్య, గృహ పన్నుల వసూలును వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. సకాలంలో పన్నులు చెల్లించని వారికి చట్ట ప్రకారం రెడ్ నోటీసులు జారీ చేయాలనీ సూచించారు. ఇప్పటివరకు వసూలు చేసిన పన్నులు, బకాయిలకు సంబంధించి మున్సిపాలిటీల వారీగా వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా త్వరితగతిన పన్ను వసూలు పూర్తి చేయాలన్నారు. పన్నుల వసూలులో నిర్లక్షం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారస్తులు తప్పనిసరిగా వాణిజ్య లైసెన్సులను పునరుద్ధరించుకునేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ భవన సముదయాలలో వ్యాపారం నిర్వహించుకుంటున్న వ్యాపారస్తుల నుంచి అద్దెలు వసూలు చేయాలన్నారు. బకాయిలు పేరుకుపోయిన దుకాణాలను సీజ్ చేయాలని ఆదేశించారు. శానిటేషన్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో నిర్మల్, బైంసా, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, రాజేష్ కుమార్, జాదవ్ కృష్ణ లు మెప్మా పీడీ సుభాష్, శానిటరీ ఇన్స్ పెక్టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ**

## పకడ్బందీగా నిర్వహించాలి

**యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలి**

**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

ప్రత్యేక వైకల్య గుర్తింపు (సదరం) కార్డుల జారీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యుడిఐడి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కోసం మీసేవ కేంద్రాలను ఆశ్రయించేవారని, ఇప్పుడు మీసేవలతో పాటు యుడిఐడి పోర్టల్, స్వంత మొబైల్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్, స్లాట్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. క్యాంపుల వివరాలు కూడా మెసేజ్‌ల ద్వారా తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ ప్రక్రియను ఈ నెల నుంచే అమల్లోకి తీసుకురావడం జరిగిందని, 21 రకాల వైకల్యం కలిగిన వారు యుడిఐడి ( యూనిక్ డిజేబిలిటీ ఐడి ) కార్డును పొందవచ్చని ఆమె తెలిపారు. సదరం కార్డును పోస్టల్ ద్వారా సంబంధిత వ్యక్తులకు చేరవేయడం జరుగుతుందన్నారు. గతంలో సదరం ధ్రువీకరణ పత్రం కలిగి ఉన్న వారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, వారికి ప్రస్తుతం ప్రభుత్వపరంగా అందుతున్న పథకాలు వర్తిస్తాయని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులు ఎలాంటి అపోహలకు గురికాకుండా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డులు జారీ చేసే క్రమంలో వైద్య బృందానికి అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గోపాల్, సునీల్, సురేష్, డిపిఎం శోభారాణి పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తుల
# పరిష్కారంపై ప్రత్యేక చర్యలు
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మార్చి 5 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ లతో కలిసి ఎ.సి.పి.లు, తహశిల్దార్లు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన తరువాత ఈ నెల 10వ తేదీ నుండి ప్రారంభమయ్యే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారంపై రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి తహశిల్దార్, ఎస్. హెచ్.ఓ., మండల పంచాయతీ అధికారి, మున్సిపల్ పరిధిలో తహశిల్దార్, ఎస్. హెచ్.ఓ., మున్సిపల్ కమీషనర్ హాజరై అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి కనీసం 15 రోజులు, గరిష్టంగా 21 రోజులలోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల పరిధిలో పరిష్కారమయ్యే భూ సమస్యలను రికార్డులను సరి చూడాలని, దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి పరిష్కరించాలని తెలిపారు. డివిజన్ స్థాయిలో రాజస్వ మండల అధికారి, ఎ.సి.పి.లు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, డి.సి.పి.లు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి అప్పటికప్పుడు పరిష్కారమయ్యే వాటిని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి ఆయా స్థాయిలలో రిజిస్టర్ ఖచ్చితంగా నిర్వహించాలని, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని, తమ పరిధిలో లేని సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పైస్థాయికి సిఫారసు చేయాలని తెలిపారు. కోర్టులో పరిష్కారమయ్యే సమస్యలపై సంబంధిత అర్జీదారులకు అవగాహన కల్పించాలని, బెదిరింపులు, ఆందోళన చర్యలకు పాల్పడినట్లయితే సంబంధిత వ్యక్తులపై ఎఫ్.ఐ. ఆర్. నమోదు చేయాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారం కొరకు అవసరమైన సమాచారాన్ని ఆయా స్థాయిల పరిధిలోని వివిధ శాఖల నుండి పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఆక్రమిత ప్రభుత్వ భూములను చేపట్టిన నిర్మాణాలను తొలగించి స్వాధీనపర్చుకోవాలని తెలిపారు. భూములకు సంబంధించి తప్పుడు / నకిలీ ధృవపత్రాలకు సంబంధించి జిల్లా స్థాయి అధికారులకు రిపోర్టు చేయాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఎ.సి.పి.లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, మండలాల తహశిల్దార్లు, సి.ఐ.లు, ఎస్.ఐ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం
### భారీగా ఆస్తి నష్టం



**వాంకిడి, మార్చి 5 (ప్రభాత సమాచారం)**
మండలంలోని బంబార గ్రామ పంచాయితీ బారేగూడలో రాత్రి గ్రామానికి చెందిన వాడై దేవాజీ ఇల్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యింది. ఫైర్ ఇంజన్ ఘటన స్థలానికి చేరుకొనే లోపు ఇల్లు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యింది. పత్తి పంట అమ్మిన డబ్బులు, నగలు, నిత్యావసర సరుకులు మంటల్లో కాలిపోయాయని, కట్టు బట్టలతో రోడ్డుపై పడ్డామని బాధితుడు దేవాజీ దంపతులు పేర్కొన్నారు. ఘటన విషయం తెలుసుకున్న ఆర్ఐ మాజీద్ ఘటన స్థలానికి చేరుకొని జరిగిన ప్రమాదం గురించి బాధ్యత కుటుంబాన్ని అడిగి తెలుసుకుని పంచనామా నిర్వహించారు. దాదాపు రూ. 21 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని వివరించారు. ఇంట్లోని సామగ్రి పూర్తి అగ్నికి ఆహుతి అయినట్లు తెలిపారు. ప్రభుత్వం తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ జరిగిన సంఘటన పర్యవేక్షణ పంచనామా విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానన్నారు.

# వంద రోజుల టీబీ క్యాంప్‌లపై కలెక్టర్ సమీక్ష





**ఆదిలాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**
బుధవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మెడికల్ ఆఫీసర్లతో కేజీబీవీ, మోడల్, వెల్ఫేర్ హాస్టల్స్, స్కూల్స్ విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ హెల్త్ ప్రొఫైల్ తయారీ, వారానికి ఒకసారి విద్యార్థులకు అందిస్తున్న ఐరన్ ఫోలిక్ మాత్రలు, వంద రోజుల టీబీ క్యాంప్‌లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మోడల్, అన్ని వెల్ఫేర్, గురుకుల స్కూల్స్, హాస్టల్స్ విద్యార్థుల హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలనీ మెడికల్ ఆఫీసర్ లను ఆదేశించారు. ఈ నెల 7 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అన్ని సంక్షేమ హాస్టల్స్, స్కూల్స్ విద్యార్థులకు టీమ్ ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు చేయాలనీ, రక్త పరీక్షలు తప్పనిసరిగా చేయాలనీ చేయాలనీ అన్నారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులను మినహాయించి, మిగితా విద్యార్థులకు స్క్రీనింగ్ టెస్ట్ చేయాలనీ, పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు అయిన తరువాత వారికి పరీక్ష లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షల వలన వారి నేర్పు, ఆరోగ్యం, మానసిక పరిస్థితులను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించవచ్చని అన్నారు. ప్రతీ గురువారం విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ మాత్రలు తప్పనిసరిగా ఇవ్వాలని అందుకు యాప్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, 5 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల పిల్లలకు పింక్ కలర్ మాత్రలు, 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలకు బ్లూ కలర్ మాత్రలు ప్రతీ గురువారం మధ్యహ్నం భోజనం అనంతరం అందించాలని అన్నారు. వందరోజుల టీబీ కార్యక్రమంలో భాగంగా టిబి పేషెంట్లకు పోషకాహారం ప్రతీ నెల అందించుటకు ఫుడ్ బాక్స్ లను నీక్షయ మిత్ర ద్వారా అందించడం జరుగుతుందని, జిల్లా లో గ్లాండ్ ఫార్మా కంపెనీ ఫుడ్ బాక్స్ లు అందించుటకు ముందుకు వచ్చారని, అందుకు జిల్లాలోని ప్రతీ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో టిబి పేషంట్ల వివరాల ప్రణాళికను సిద్ధం చేయాలనీ, త్వరలోనే ఈ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, విధులకు సక్రమంగా హాజరు కావాలని అన్నారు. వేసవి దృష్ట్యా ఆశ వర్కర్స్ దగ్గర ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్ పాల్గొన్నారు.

# మహిళల ఎదుగుదలకు చేయూతను అందించాలి
### నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్





**నిర్మల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**
మహిళల ఎదుగుదలకు చేయూతను అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల వేడుకలలో భాగంగా మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 22 నుంచి మార్చి 8 వరకు 45 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి పాఠశాలలలో విద్యార్థులకు మహిళ విద్య ఆవశ్యకత, మహిళా సాధికారిత, బాలికలు, మహిళల హక్కులు, చట్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు, తదితర అంశాలపై అవగాహనను పెంపొందించామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళ సంక్షేమ అధికారులంతా సమాజంలో బాలికలకు, మహిళలకు ఇబ్బందులు కలిగితే వెంటనే రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆడపిల్లలు కుటుంబానికి భారం కాదని, నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. 100, 1098,181, 1930 హెల్ప్ లైన్ నంబర్ల పై బాలికలు, మహిళలు పరిజ్ఞానం కలిగి ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. దేశాభివృద్ధిలో మహిళలంతా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్) జి. రాధిక మాట్లాడుతూ, మహిళలకు సంబంధించిన హక్కులు, చట్టాలపై మరింత విస్తృత అవగాహన పెంపొందించాలన్నారు. మహిళలందరికీ న్యాయపరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. బాలికలు, మహిళల్లో బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006 గురించి చైతన్యం కలిగించాలన్నారు. ఆ తర్వాత అదనపు కలెక్టర్, సీనియర్సివిల్ జడ్జి, అధికారులతో కలిసి బేటి బచావో బేటి పడావో ప్రతిజ్ఞ చేసి, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ నాగమణి, డీఎంహెచ్ రాజేందర్, ఏఎన్ఎం ఆశాలు, మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

- బాలికలు ఉన్నత విద్యను చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలి
- బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలపై అవగాహన కలిగి ఉండాలి
- 'బేటీ బచావో బేటీ పడావో' ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు
- నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నిర్మల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)
బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఆవశ్యకత తెలియజేసేందుకు జిల్లాలోని పలువురు డిగ్రీ విద్యార్థినులతో బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ విద్యార్థినుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు ఉన్నత విద్యను చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున జనవరి 22వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు 45 రోజుల కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచే బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వివిధ హెల్ప్ లైన్ నంబర్లు 100, 1098,181, 1930 లు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, బాలికలు, మహిళల హక్కులు, చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పరిపాలన విధానం, భవిష్యత్ ప్రణాళిక, మహిళా సాధికారత ,బేటీ బచావో బేటీ పడావో యొక్క ప్రాముఖ్యత, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ నాగలక్ష్మి, మిషన్ శక్తి సమన్వయకర్త సవిత, మిషన్ శక్తి బృంద సభ్యులు, విద్యార్థినులు, అధ్యాపకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మాస్ కాపీయింగ్ జరిగితే
# ఇన్విజిలేటర్లపై చర్యలు
### ఉట్నూర్ సబ్ కలెక్టర్



ఇంద్రవెల్లి, మార్చి 5 (ప్రభాత సమాచారం)
మండలంలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ బుధవారం తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు తాగునీరు, వైద్యంతోపాటు ఇతర విషయాలపై ఆరా తీశారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్కు పాల్పడితే ఇన్విజిలేటర్ల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఇతరులు రాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట అధికారులు, తదితరులు పాల్గొన్నారు. తొలిరోజు పరీక్షల సందర్భంగా విద్యార్థులు ఇబ్బందులు పడకుండా కేంద్రంలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు హాల్ టికెట్ల ప్రకారంగా కేటాయించిన గదుల గురించి వివరించారు. హాల్‌లోకి వెళ్లే విద్యార్థులు కాపీయింగ్ పాల్పడకుండా తనిఖీలు చేశారు.

## 12న బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన

ఇచ్చోడ, మార్చి 5 (ప్రభాత సమాచారం)
గుడిహత్నూర్ ఈనెల 12న ఇచ్చోడ మండల కేంద్రంలో జరగబోయే ధ్యాన బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గుడిహత్నూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ధార్థ్ ససనే బుధవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధ్యాన బుద్ధ విగ్రహ ప్రతిష్టపన కార్యక్రమానికి తన వంతుగా రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు.



# అడవి పందుల దాడిలో ఇద్దరికి గాయాలు



పెంబి, మార్చి 5 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని అటవీప్రాంతంలో అడవి పందుల దాడిలో ఇద్దరికి గాయాలయ్యాయి. మండలంలోని సక్కిగూడ గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు సిడం లక్ష్మణ్, సిడం తుకారాం మంగళవారం అర్ధరాత్రి పంటకు కాపలా ఉండేందుకు ఎండ్లబండ్లపై బయలు దేరారు. గ్రామ శివారులో అడవి పందుల గుంపు ఒక్కసారిగా ఎదురు వచ్చి ఎడ్ల బండిపై దాడి చేశాయి. దీంతో ఎడ్ల బండి అదుపుతప్పి బోల్తాపడింది. దీనితో ఇద్దరికి కాళ్లు విరిగాయి. అంబులెన్స్‌కు సమాచారం అందించగా అంబులెన్సులో ఈఎంటీ కృష్ణ ప్రాథమిక చికిత్స అందించి బాధితులను నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## కోళ్లపై విషప్రయోగం..
# పౌల్ట్రీ ఫాంలో 500 కోళ్లు మృతి

భైంసా, మార్చి 5 (ప్రభాత సమాచారం)
కోళ్ల ఫారంలో దాదాపు 500 పైన కోళ్లు మృతి చెందిన ఘటన భైంసా మండలం తిమ్మాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. నీటి ట్యాంకులో గిట్టని దుండగులు విషం కలపడంతో ఆ నీటిని తాగినా దాదాపు 500 కోళ్లు పైనే మృతి చేదాయని బాధితుడు ఫణిందర్ పోలీసులుకు, వెటర్నరీ డాక్టర్‌కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకొన్న రూరల్ సీఐ నైలు పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. వెటర్నరీ డాక్టర్ విట్టల్ మృతి చెందిన కోళ్లను పరిశీలించి వాటి నుండి శాంపిల్స్ నీ ఐ.ఎఫ్.సి.ఎల్ పంపుతున్నట్లు తెలిపారు. అయితే ఫారంలో దాదాపు 2000 కోళ్లు వున్నాయని, అందులో 500 పైనే కోళ్లు మృతి చెందాయని, మిగతావాటి పరిస్థితి సైతం విషమంగా వుందని, వాటి విలువ 10 లక్షల పైనే ఉంటుందని బాధితుడు వాపోతున్నారు.





## అర్హులైన ప్రతీ ఒక్కరికి
# 'ఉపాధి' కల్పించాలి

లక్షెట్టిపేట, మార్చి 5 (ప్రభాత సమాచారం)
మండలంలోని గ్రామాల్లో ఉపాధిహామీ పనులు లేవని ఎవరూ చెప్పకూడదని ఎంపీడీవో సరోజ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని ఎంపీడీవో మీటింగ్ హాలులో బుధవారం ఉపాదిహామీ సిబ్బందితోపాటు పంచాయతీ సెక్రెటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ 80మంది, మేట్‌లు ఉన్న గ్రామాల్లో 40మందికి తక్కువ కాకుండా ప్రతీరోజు పనులు చేపట్టాలన్నారు. పంచాయతీ సెక్రటరీలతో పాటు గ్రామ పెద్దల సమన్వయంతో పనులు సృష్టించుకోవాలని ఆదేశించారు. ప్రతీ గురువారం లేబర్ ఇంప్రూమెంట్ చేపట్టకపోతే సిబ్బందిపై ఉన్నతాధి కారులకు నివేదికను పంపించడంతో పాటు శాఖపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం



(ప్రభాత సమాచారం, ప్రతినిధి)
కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందారు. హోరాహోరీగా సాగిన కౌంటింగ్లో 5,500 ఓట్ల మెజార్టీతో బీజేపీ అభ్యర్థి విజయం దక్కించుకున్నారు. కౌంటింగ్ కేంద్రం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి కన్నీటి పర్యంతమై వెళ్లిపోయారు. నరేందర్ రెడ్డి రెండో స్థానం, బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ మూడో స్థానానికి పరిమితం అయ్యారు. తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలో బీజేపీ హవా కొన సాగింది. కరీంనగర్ గ్రాడ్యుయేట్ సిట్టింగ్ ఎమ్మెల్సీని కాంగ్రెస్ కోల్పోయింది. ఎన్నికలు జరిగిన 3 ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ రెండింటిని కైవసం చేసుకుంది. రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాల్లో ఒకటి బీజేపీ కైవసం చేసుకోగా, మరొకటి పీఆర్టీయూ సొంతం చేసుకుంది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలవగా, వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్రెడ్డి రెండో ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధించారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 19 మంది అభ్యర్థులు పోటీ చేశారు. సమీప ప్రత్యర్థి అయిన సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిపై 5,521 ఓట్ల మెజారిటీతో శ్రీపాల్రెడ్డి విజయం సాధించారు. శ్రీపాల్రెడ్డికి 13,969 ఓట్లు రాగా, నర్సిరెడ్డికి 8,848 ఓట్లు వచ్చాయి. కాగా, కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాన్ని ముందు నుంచీ ఊహించినట్టుగానే బీజేపీ కైవసం చేసుకుంది. నియోజకవర్గ పరిధిలో మొత్తం 27,088 ఓట్లకుగాను.. 25,041 ఓట్లు పోల్ అయ్యాయి. అందులో 24, 144 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. 897 ఓట్లు చెల్లలేదని అధికారులు ప్రకటించారు. గెలుపు కోటాగా 12,073 ఓట్లను నిర్ధారించారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులోనే బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్యకు 12,959 ఓట్లు, వంగ మహేందర్‌రెడ్డికి 7,182, అశోక్ కుమార్కు 2,621, రఘోత్తంరెడ్డికి 428 ఓట్లు వచ్చాయి. తొలిరౌండ్లోనే బీజేపీ అభ్యర్థి మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలిచారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి



## టీపీసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్

ఆదిలాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేలా సమష్టిగా ముందుకు సాగాలని టీపీసీసీ రాష్ట్ర వ్యవహరాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. బుధవారం గాంధీభవన్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి సమీక్షా సమావేశానికి ఖానాపూర్ వెడ్మ బొజ్జు, మాజీ ఎమ్మెల్యేలు రాథోడ్ బాపూరావు, రేఖానాయక్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీలు కంది శ్రీనివాసరెడ్డి, ఆడె గజేందర్, పార్లమెంట్ ఇన్ చార్జి ఆత్రం సుగుణ, తదితరులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులకు ఆమె స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అన్ని పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలో పేతం చేసేలా ఐక్యంగా పనిచేయాలన్నారు. ఎలాంటి విభే దాలకు తావులేకుండా పార్టీ పటిష్టత, స్థానిక సంస్థలన్నింటి లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ముఖ్యంగా.. కులగణన ద్వారా అణగారిన కులాలకు జరిగే ప్రయోజనం, వర్గీకరణ అంశాలకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం కల్పించాలని పేర్కొన్నారు. పార్టీలో క్రమశిక్షణకు ప్రాధాన్యం ఇస్తామని, పార్టీ అంతర్గత విషయాలను బయట మాట్లాడితే వేటు పడటం ఖాయమని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు అందుతున్నా సరిగా అందట్లేదంటూ బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోందనే విషయాన్ని నేతలు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా పని చేస్తూ బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలను తిప్పి కొట్టాలని మీనాక్షిసూచించారు. నియోజకవర్గాల ఇన్‌చార్జులు బాధ్యతతో పని చేయాలని.. వారి వల్ల సమస్యలు వస్తే వారిని తొలగిస్తామని స్పష్టంచేశారు. సమావేశంలో పాల్గొన్న మహేష్‌కుమార్ గౌడ్.. పార్టీలో కొత్త, పాత నేతలు ఐక్యతతో ముందుకు సాగాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన చేశారు. పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండాలని.. మండల కమిటీల పనితీరుపైన పునః సమీక్ష చేసుకోవాలని సూచించారు.



## మావోయిస్టులకు, అసాంఘీక శక్తులకు సహకరించవద్దు

ఆసిఫాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)
కెరమెరి పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల ప్రాంతాలను ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ బుధవారం సందర్శించారు. ప్రజలు మావోయిస్టులకు, అసాంఘీక శక్తులకు సహకరించవద్దు అన్నారు. కొమరం భీం జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాల మేరకు కెరమెరి మండలంలోని మారుమూల ప్రాంతాలైన టోకెన్ మోవడ్, చాల్బాడి, పాటా గూడా , పిట్టగూడాలో ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ తదితరులు పర్యటించారు.

## ప్రమాదంలో ఇల్లు దగ్ధం

ఉట్నూర్, మార్చి 5 (ప్రభాత సమాచారం)
ప్రమాదవశాత్తు ఇలు కాలిపోయిన ఘటనలో సుమారుగా 60 వేల నగదు, రెండు క్వింటల్ల పత్తి, సామగ్రి కాలిపోయిన ఘటన బుధవారం మండలంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో ఘన్‌పూర్ పంచాయతీ పరిధిలోని చింతగూడ గ్రామంలో గంగాధర్‌కు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ గా తానికి గురై కాలిపోయింది. కాలిపోయిన ఘటనలో ఇంట్లో ఉన్న సామన్ తో పాటుగా రెండు క్వింటాళ్ల పత్తి, ఇతర పరికరాలు మొత్తం కాలిపోయాయని, నిరుపేద బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ప్రమాదం జరిగిన సంఘటనలో ఇంట్లో ఎవరూ లేకపో వడం, మంటలు ఇతర ఇండ్లకు వ్యాపించకుండా చుట్టుపక్కల వారు మంటలను ఆర్పివేయడంతో వల్ల పెద్ద ప్రమాదమే తప్పింది.

## సెలూన్‌లో ఒకరి మృతి

నిర్మల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)
నిర్మల్ పట్టణంలో బుధవారం వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఈద్గాం చౌరస్తాలో గల ఓ హెయిర్ కటింగ్ సెలూన్‌లో పనిచేస్తున్న బాలు (37) ఒకేసారి కుప్పకూలడంతో గమనించిన స్థానికులు అయనను హుటాహుటిన నిర్మల్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలు చేసిన వైద్యులు అప్పటికే మృతి చెందాడని పేర్కొనడంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని తమ సొంత ఊరికి తీసుకెళ్లారు.

## గంజాయి సేవిస్తున్న వారి అరెస్ట్

చెన్నూర్, మార్చి 5 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని కిష్టంపేట ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న పదిమందిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ రవీందర్ తెలిపారు. పట్టణంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రోజువారి దినచర్యలో భాగంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సందర్భంలో కిష్టంపేట ప్రాంతంలో కొంతమంది యువకులు పోలీసులను చూసి అనుమానాస్పదంగా పరా రవుతున్న సందర్భంలో వారిని వెంబడించి పట్టుకుని విచారించగా వారు గంజాయి సేవిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారిని స్థానిక పోలీస్ స్టేషన్ లో విచారించి సమాచారాన్ని సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గోదావరి నదిలో మునిగి మృతి

కడెం, మార్చి 5 (ప్రభాత సమాచారం)
కడెం మండలంలోని చిట్యాల గుండుగూడ గ్రామానికి చెందిన పందిరి జలపతి (56) పొలం పనులకు వెళ్లి సమీప గోదావరి నదిలో స్నానం చేయడానికి వెళ్లగా కాలు జారి నీటిలో మునిగి మృతి చెందినట్లు భార్య సీతా బాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## మలేషియా జైలులో కడెం మండల వాసులు

కడెం, మార్చి 5 (ప్రభాత సమాచారం)
కడెం మండలం లింగాపూర్, మున్యాల్ గ్రామాలకు చెందిన ఆరుగురు ఉపాధి నిమిత్తం మలేషియాకు వెళ్లారు. అనంతరం అక్కడ ఆకారణంగా జైల్లో ఉన్నారని కుటుంబసభ్యులకు సమాచారం అందగా కుటుంబసభ్యులు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భుక్యా జాన్సన్ నాయక్‌కు వివరాలు తెలుపగా ఎలాగైనా జైలులో ఉన్నవారిని విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చి వారి కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహాయంతో బుధవారం మలేషియా వెళ్లారు. అక్కడ ఉన్నతాధికారు లను సంప్రదించి వారు అక్రమ ఆయుధ చట్టం కింద జైలులో ఉన్నారని తెలుసుకొని మలేషియాలో జైల్లో ఉన్న రాచకొండ నరేష్, తలారి భాస్కర్, గురుజాల శంకర్, గురిజాల రాజేశ్వర్, గుండ శ్రీనివాస్, దస్తూరాబాద్ మండలం మున్యాల్ గ్రామానికి చెందిన యమునూరి రవీందర్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న వీరందరినీ భుక్యా జాన్సన్ నాయక్ ములాఖాత్ అయి వారిని పరామర్శించి, ఓదార్చారు. విడుదల కొరకు కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. అనంతరం మలేషియా అధి కారులతో మాట్లాడి ఉపాధి నిమిత్తం వీరు మలేషియా వచ్చారని ఎలాంటి నేరం చేయాలేదని అకారణంగా వీరు జైల్లో మగ్గుతున్నారని భారతదేశంలో వీరి కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని ఉపాధి కోసం మలేషి యా వచ్చి ఇక్కడ జైల్లో మగ్గుతున్నారని తక్షణమే వీరి విడుదలకు తమవంతు సహాయ సహకారాలను అందించాలని అధికారులను కోరారు. అనంతరం సొంత నిధులతో విరి విడుదల కోరకు ప్రత్యేకంగా అక్కడి స్థానిక న్యాయవాదులను నియమించి త్వరగా వీరు మలేషియా జైలు నుంచి విడుదలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని జైల్లో ఉన్న ఆరుగురు విడుదలై ఇంటికి తిరిగి వచ్చే వరకు తన శాయశక్తుల కృషి చేస్తానని జాన్సన్ నాయక్ అన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



సిరికొండ, మార్చి 5 (ప్రభాత సమాచారం)
విద్యుదాఘాతానికి గురై ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన సిరికొండ మండలం లోని తుమ్మలపాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శివరాం తెలిపిన కథనం ప్రకారం.. తుమ్మలపాడ్ గ్రామా నికి చెందిన విలాస్ (28) తమ ఇంటి గోడకున్నా విద్యు త్ వైర్ ను షాక్ తగలడంతో విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. విషయం స్థానికులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించేలోపు చనిపోయారు. తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరాం తెలిపారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

చెన్నూర్, మార్చి 5 (ప్రభాత సమాచారం)
మండలంలోని పొక్కూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీపనులను బుధవారం ఈజీఎస్ ఏపీవో గంగాభవాని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు కొలతల ప్రకారం పనిచేస్తే ఒక కూలీకి రూ. 300 చెల్లించడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మాత్రమే పనిచే యాలని తెలిపారు. జాబ్‌కార్డు ఉన్న వారు పశువుల కొట్టాలు, మేకల కొట్టాలు, కోళ్ల షెడ్లు, అజోల్లా గడ్డి పెంపకం, నాడెపు కంపోస్టు పిట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆమె వెంట టీఏ రవికుమార్, ఎఫ్ఏ వెంకటస్వామి ఉన్నారు.

## విద్యుత్ తీగలు అమర్చిన ఇద్దరి అరెస్టు

పెంచికల్‌పేట, మార్చి 5 (ప్రభాత సమాచారం)
వన్యప్రాణులను వేటాడటానికి విద్యుత్ తీగలను అమర్చిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎఫ్ఆర్‌వో అనిల్ కుమార్ తెలి పారు. కమ్మర్గాం గ్రామానికి చెందిన తలండి వెంకటేష్, సిడాం అశోక్ వన్యప్రాణులను వేటాడానికి పంట చేనులో విద్యుత్ తీగలను అమర్చరానే పక్కా సమాచారంతో సిబ్బందితో కలిసి దాడి చేసి అదుపులో తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నారు. నిందితులను ఇద్దరిని కోర్టులో హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు తెలిపారు. వారి వెంట ఎఫ్ఎస్ఏ జగన్మోహన్, ఎఫ్బీవో విజయలక్ష్మీ, సిబ్బంది ఉన్నారు.

## 'పోలీస్ అక్క' పేరుతో విద్యార్థులకు అండ

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

నిర్మల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)
నిర్మల్ జిల్లాలో మహిళా దినోత్సవం సందర్భంగా పోలీస్ అక్క పేరుతో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు బుధవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. జిల్లాలోని 18 కేజీబీవీ పాఠశాలలకు 18 మంది మహిళా కానిస్టేబుల్స్‌ను అనుసంధానకర్తలుగా నియమిస్తామని, వారు పాఠశాలలను దత్తత తీసుకొని విద్యార్థులకు అండగా ఉంటారని పేర్కొన్నారు. పాఠశాలలో సైబర్ నేరాలు, స్త్రీలకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

## మూడో యూనిట్ పనులకు సిద్ధంగా ఉండాలి

జైపూర్, మార్చి 5 (ప్రభాత సమాచారం)
సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు విస్తరణలో భాగంగా మూడో యూనిట్(800 మెగావాట్లు) ప్లాంటు నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉండాలని సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటును సందర్శించారు. ప్లాంటు నిర్మాణ స్థలం పరిశీలించి పైలాన్ నిర్మాణంపై అధికారులతో చర్చించారు. 1200మెగావాట్ల బీటీజీ ఏరియాలో బాయిలర్స్ పరిశీలించి విద్యుత్ ఉత్పత్తి, ఉత్పాదకతను గమనించి ప్లాంటు నిర్వహణలో లోపాలు లేకుండా నిరంతరం విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. సాయంత్రం ఎస్టీపీపీ ఓపెన్ ఆడిటోరియంలో ఇటీవల ఫైనాన్స్ జీఎంగా పని చేసి పదవీ విరమణ పొందిన టి.సుధాకర్కు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఈడీ శ్రీనివాసులు, వోఅండ్ఎం చీఫ్ జెసెంగ్, ఏజీఎంలు ప్రసాద్, వేణుగోపాలరావు, సీఎంవోఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్రావు, సముద్రాల శ్రీనివాస్, ఫారెస్ట్ మేనేజర్ చంద్రమణి, తదితరులు పాల్గొన్నారు.

## నిందితులపై చర్యలకు డిమాండ్

మందమర్రి, మార్చి 5 (ప్రభాత సమాచారం)
తన భర్త వినయ్ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ బుధవారం మందమర్రి అంగడిబజార్ కు చెందిన మృతుడు వినయ్ భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులు అదే ఏరియాకు చెందిన శ్రీనివాస్ ఇంటి ఎదుట నిరసన చేపట్టారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు న్యాయం చేస్తామని నచ్చజెప్పారు.



# కంది రైతుపై.. దళారీ.. సవారీ..!

విక్రయానికి సిద్ధంగా కందులు, మరికొన్ని చోట్ల కోతకు వచ్చిన కంది పంట

ఆరుగాలం కష్టపడి పంచించిన పంట చేతికొచ్చే సమయానికి ధర తగ్గడంతో కంది రైతులు ఆవేదన చెందుతున్నారు. రెండు నెలల క్రితం వరకు 10వేల రూపాయల వరకు పలికింది. జిల్లాలో మూడే కొనుగోలు కేంద్రాలు ఉండడంతో దూరభారంతో పలువురు రైతులు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో 7,550 రూపాయలు పలుకుతుండగా దళారులు 6500-6800 రూపాయలు రైతుల చేతిలో పెడుతున్నారు.

- కంది రైతుకు రంది
- పంట చేతికొచ్చిన దశలో.. పడిపోతున్న కంది ధరలు
- ప్రభుత్వ మద్దతు ధర రూ.7550
- ప్రైవేటులో రూ.6,500- 6,800 వరకే
- రెండు నెలల క్రితం వరకు 10వేల వరకు పలికిన ధర
- జిల్లాలో 38,223 ఎకరాల్లో కంది సాగు



**ఆసిఫాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

కంది పంట చేతికొచ్చే దశలో ధరలు తగ్గుతుండడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ప్రస్తుతం ప్రైవేటులో ధర రూ. 6,500 నుంచి6,800 వరకే అడుగుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నట్టుండి సుమారుగా 3,500 వరకు ధరలు తగ్గుతుండడం రైతులను విస్మయానికి గురి చేస్తోంది. దీంతో రైతులు కొనుగోలు కేంద్రాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి.

**లక్ష క్వింటాళ్లపైనే దిగుబడి..**

ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో కంది కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌లో ప్రారంభం కాగా త్వరలోనే జైనూరులో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని జిల్లా అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ మద్దతు ధర రూ. 7,550తో కొనుగోలు ప్రారంభించారు. జిల్లా పరిధిలో 38,223 ఎకరాల్లో కంది పంటను రైతులు సాగుచేయగా సుమారుగా లక్ష క్వింటాళ్లపైనే దిగుబడి వచ్చే అవకాశం ఉన్నది. విపణిలో కందుల ధర తగ్గిపోవడంతో ప్రభుత్వం ఏర్పాటుచేసే కొనుగోలు కేంద్రాలపైనే రైతులు ఆధారపడాల్సి వస్తున్నది. కాగా మద్దతు ధరతో కందుల కొనుగోలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం రైతులకు ఊరటనిచ్చే అంశంగా ఉంది. తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య (మార్క్‌ఫెడ్) ఆధ్వర్యంలో కొనుగోళ్లు చేపట్టనున్నారు. జిల్లాలో ధరలు తక్కువ ఉండడంతో మహారాష్ట్రకు వెళ్లి అమ్ముకుంటున్నామని రైతులు చెబుతున్నారు. ఇక్కడి కంటే క్వింటాల్‌కు సుమారుగా రూ.200 వరకు అదనంగా వస్తుందని రైతులు చెబుతున్నారు.

**కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి..**
**ప్రవీణ్‌రెడ్డి, జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి**

జిల్లాలో మూడు కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఇప్పటికే కాగజ్‌నగర్, ఆసిఫాబాద్‌లో ప్రారంభం అయ్యాయి. త్వరలోనే జైనూరులో ప్రారంభిస్తాం. రైతులు కొనుగోలు కేంద్రాల్లో కంది పంటను విక్రయించుకోవాలి. ప్రభుత్వ ధర రూ. 7,550 చెల్లిస్తున్నాం. దళారులను నమ్మి తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దు.

## పక్షుల లెక్క తేలింది

### జన్నారం డివిజన్‌లో 201 రకాలు గుర్తింపు

**జన్నారం, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

పక్షుల గమనానికి పరిధిలు లేవు. అవి ఖండాలు దాటి ప్రయాణిస్తూ పర్యావరణంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. పర్యావరణంలో జరిగే పెను మార్పుల వల్ల కొన్ని జాతుల పక్షులు వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వలస వెళ్తుంటాయి. ఇలాంటి పక్షులను మనం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పక్షులు ఎంతో జీవవైవిధ్యం ప్రదర్శిస్తూ మానవాళి మనుగడకు, పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా పక్షుల వివరాలను తెలుసుకునేందుకు అటవీశాఖ, డబ్ల్యూడబ్ల్యూఎఫ్ సంస్థలు సంయుక్తంగా సర్వే నిర్వహించాయి. ఈ ఏడాది జనవరి 24 నుంచి 26 వరకు జంతుగణన మాదిరి కవ్వాల్ టైగర్ జోన్‌లోని జన్నారం అటవీ డివిజన్‌లో పక్షుల గణన చేశారు. 28 మంది సభ్యులు ఏడు బృందాలుగా ఏర్పడి డివిజన్లోని 40 అటవీ బీట్లలో సర్వే చేశారు. డివిజన్లో సంచరిస్తున్న పక్షుల వివరాలను సేకరించారు. వీటితో పాటుగా అంతరించిపోయే దశలో ఎన్నిరకాల పక్షులు ఉన్నాయి ఏఏ కేటగిరీలో ఏ పక్షులున్నాయో సర్వేలో తేలినట్లు అధికారులు పేర్కొంటున్నారు.



## పట్టభద్రుల సీటూ కమలానిదే!

- గ్రాడ్యుయేట్‌లోనూ బీజేపీ హవా - అధిక ఓట్లతో గెలిచిన అంజిరెడ్డి
- మూడు రోజులు సాగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు - అధిక ఓట్లతో గెలిచిన అంజిరెడ్డి

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారు. మూడు రోజులపాటు ఉత్కంఠగా సాగిన ఓట్ల లెక్కింపులో ఎలిమినేషన్ రౌండ్లతో బీజేపీ గెలుపు ఖరారైంది. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు తర్వాత కూడా గెలుపునకు సరిపడా కోటా ఓట్లు రాకపోయినా అంజిరెడ్డికి అత్యధిక ఓట్లు రావడంతో ఆయననే విజేతగా ప్రకటించారు. చివరి వరకు హోరాహోరీగా పోరాడిన కాంగ్రెస్ అభ్యర్థి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధించడంతో శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు.

**సుదీర్ఘంగా సాగిన కౌంటింగ్...**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఫిబ్రవరి 27న జరగ్గా, మార్చి 3న కౌంటింగ్ ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్విరామంగా మూడు షిఫ్ట్ ల్లో 800మంది కౌంటింగ్ సిబ్బంది కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో 21 టేబుళ్లపై లెక్కింపు పక్రియ చేపట్టారు. సోమవారం ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రారంభించిన అధికారులు, మంగళవారం మధ్యాహ్నం వరకు చెల్లని ఓట్లను వడపోసి, కట్టలు కట్టారు. మంగళవారం రాత్రి నుంచి మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కింపు చేపట్టి బుధవారం ఉదయం 8.30గంటల నుంచి ఎలిమినేషన్ రౌండ్లను ప్రారంభించారు. ఎలిమినేషన్ రౌండ్లలో బరిలో ఉన్న 54మందిలో తక్కువ ఓట్లు కలిగి ఉన్న వారిని ఒక్కొక్కరిగా తొలగిస్తూ, వారికి వచ్చిన ద్వితీయ ప్రాధాన్యత ఓట్లను మిగతా అభ్యర్థులకు పంచుతూ కౌంటింగ్ పక్రియను 3రోజులపాటు సుదీర్ఘంగా కొనసాగించారు.

**ముగ్గురికే 92.52శాతం ఓట్లు..**

ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో 56మంది అభ్యర్థులు నిలిచారు. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ అభ్యర్థుల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. చెల్లుబాటైన ఓట్లలో 92.52శాతం(2,06,659) మొదటి ప్రాధాన్యత ఓట్లు ఈ ముగ్గురికే వచ్చాయి. మిగతా 53 మంది స్వతంత్ర అభ్యర్థులు 16,684 ఓట్లు మాత్రమే సాధించారు.

**రెండో ప్రాధాన్యత ఓట్లలోనూ బీజేపీదే హవా...**

నిర్ధారిత కోటా ఓట్ల కోసం అభ్యర్థుల ఎలిమినేషన్ పక్రియను చేపట్టగా అందులో సైతం బీజేపీ అభ్యర్థి అధిక్యం చూపారు. తొలుత 53మందిని ఎలిమినేషన్ చేసి రెండో ప్రాధాన్యత ఓట్లు లెక్కించగా బీజేపీ అభ్యర్థికి 78,635 ఓట్లు, కాంగ్రెస్కు 73,644 ఓట్లు, బీఎస్పీకి 63,404 ఓట్లు వచ్చాయి. 53 మందిని ఎలిమినేషన్ చేసినా.. కోటా ఓట్లను ఎవరూ సాధించకపోవడంతో మూడో స్థానంలోని బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణను ఎలిమినేట్ చేశారు. ఆయనకు వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కించారు. దీంతో బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. చివరకు బీఎస్పీ అభ్యర్థికి పోలైన ఓట్లలో చాలామంది రెండో ప్రాధాన్యత ఓటును బీజేపీకే వేయడంతో విజయం దక్కింది.

## 'తుమ్మల'కు కవిసంధ్య పురస్కారం

**నిర్మల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కవిసంధ్య సాహితీ సంస్థ, నారాయణరావు ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి కవితా పోటీలలో నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన కవి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు తుమ్మల దేవరావుకు కవిసంధ్య పురస్కారం దక్కింది. అతను రచించిన 'వరి గొలకులు' కవిత కన్సోలేషన్ బహుమతికి ఎంపికైనట్లు కవిసంధ్య సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈట శిఖామణి, దాట్ల దేవదానం రాజు తెలిపారు. ఈ నెల 23న హైదరాబాద్‌లోని తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో అవార్డు అందుకోనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## బాసర గోదావరిలో నీట మునిగి వ్యక్తి మృతి

**ముథోల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

బాసర గోదావరిలో నీటమునిగి ఒకరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని బీదరెల్లి గ్రామానికి చెందిన డోన్ గాలే మారుతి (34) కుటుంబ సభ్యులతో కలసి ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌తో పాటు ఇతర పుణ్య క్షేత్రాలను దర్శించుకున్నాడు. తిరుగు ప్రయాణంలో బుధవారం బాసర గోదావరినదికి వచ్చారు. స్నానం చేస్తుండగా నీటమునిగి మృతి చెందాడు.



# నాగార్జునతో ఊరమాస్ సాంగ్ ..

ఒకప్పుడు టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ఆ తర్వాత డల్ అయింది. వరుస పరాజయాలతో ఆమెకి అవకాశాలే కరువయ్యాయి. స్టార్ హీరోలతో కలిసి పని చేసిన పూజా హెగ్డే ఇప్పుడు చిన్న హీరోలతో కూడా పని చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. అయితే పూజా హెగ్డేకి ఇప్పుడు తెలుగులో పెద్దగా అవకాశాలు లేవు. తమిళంలో మాత్రం రెండు సినిమాలు చేస్తుంది. అవి రెండూ భారీ మూవీస్ కావడం విశేషం. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా రూపొందుతున్న కూలీలో స్పెషల్ సాంగ్ కూడా చేయబోతున్నట్టు టాక్ వినిపిస్తుంది. ఈ సినిమాలు పూజా హెగ్డేకి ఎంత వరకు ప్లస్ అవుతాయా అని అభిమానులు చర్చించుకుంటున్నారు. పూజా హెగ్డే తెలుగులో ప్రభాస్, ఎన్టీఆర్, మహేష్ బాబు, అల్లు అర్జున్, రామ్ చరణ్, నాగచైతన్య, అఖిల్, వరుణ్ తేజ్ వంటి హీరోలతో నటించింది. అయితే క్రేజ్ ఉన్న సమయంలోనే పూజా హెగ్డే రంగస్థలంలో జిగేల్ రాణి అనే స్పెషల్ సాంగ్‌కి చిందులేసింది. ఆ పాట థియేటర్లని ఊపేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దాన్ని మించి..కూలీలో ఐటెమ్ సాంగ్ ఉంటుందట. అందులో కింగ్ నాగార్జునతో ఈ అమ్మడు ఆడిపాడనుందని అంటున్నారు. ఊరమాస్‌గా ఈ పాట ఉండనున్నట్టు తెలుస్తుండగా, ఇందులో నాగ్‌తో కలిసి పార్టీలో తెగ రచ్చ చేయనుందట. ఇందులో పూజా లుక్ కూడా అదిరిపోయేలా ఉంటుందని అంటున్నారు. కాగా, రజనీకాంత్ కూలీలో నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. నెగటివ్ షేడ్ ఉన్న రోల్ అని సమాచారం. ఇదిలా ఉంటే ఇప్పటికే నాగ్ తనయులు నాగచైతన్యతో ఒక లైలా కోసం, అఖిల్‌తో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ చిత్రాల్లో నటించిన పూజా హెగ్డే ఇప్పుడు నాగార్జునతో చిందులేయడం హాట్ టాపిక్‌గా మారింది.



## కల్యాణ్‌రామ్ సినిమాలో కీలక పాత్రలో విజయశాంతి

నందమూరి కల్యాణ్ రామ్ హీరోగా ఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ప్రదీప్ చిలుకూరి దర్శకుడు. విజయశాంతి కీలక పాత్రలో కనిపిస్తారు. సాయి మంజ్రేకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, అర్జున్ రాంపాల్ విలన్ రోల్ పోషిస్తున్నారు. ఈ సినిమాకు 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఇందులో విజయశాంతి పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారని సమాచారం. కొన్నేళ్ల గ్యాప్ తర్వాత ఆమె మహేశ్ నటించిన సరిలేరు నీకెవ్వరూ' సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చారు. తదుపరి కల్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో కీలక పాత్ర చేయడానికి అంగీకరించారు. ముప్పా వెంకయ్య చౌదరి, సునీల్ బలుసు, అశోక్ వర్ధన్, కల్యాణ్ రామ్ కలిసి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. అజనీష్ లోక్‌నాథ్ స్వరాలు అందిస్తున్నారు.

# నిషా ఎక్కిస్తున్న నభా అందాల కిక్కు..!



మ్యాస్ట్రో భామ నభా నటేష్ మరోసారి తన అందాల ప్రదర్శనతో సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. కొందరు హీరోయిన్స్ సినిమాలు చేయకపోయినా సోషల్ మీడియా ఫేవరిజంతో అలా నెట్టుకొస్తుంటారు. అలాంటి భామల లిస్ట్ లో నభా టాప్ ప్లేస్ లో ఉంటుంది. చూడ చక్కని ఈ భామ నటనలో కూడా మంచి మార్కులే కొట్టేస్తుంది. కానీ ఎంత టాలెంట్ ఉన్నా సరైన అవకాశాలు రావట్లేదు. సోషల్ మీడియాలో మాత్రం ఈ భామ అందాల విందు చేస్తూ ఉంటుంది. ముఖ్యంగా గ్లామర్ షో విషయంలో ఎలాంటి మొహమాట పడని నభా నటేష్ ఫాలోవర్స్ కి కిక్ ఎక్కించే అందాల సొగసులతో అలరిస్తుంది. లేటెస్ట్ గా కాల్విన్ క్లైన్ లోదుస్తులు వేసుకుని అమ్మడు చేస్తున్న స్కిన్ షో ఐతే నెక్స్ట్ లెవెల్ అనిపించేలా ఉంది. నభా అందాల మత్తు నిషా ఎక్కించేలా ఉందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. బాలీవుడ్ లో కాల్విన్ క్లైన్ కి దిశా పటాని బ్రాండ్ అంబాసిడర్ గా చేసినన్నాళ్లు అమ్మడు ఒక రేంజ్ లో రెచ్చిపోయింది. ఇప్పుడు బహుశా ఆ బాధ్యత నభా తీసుకుందో ఏమో కానీ తన గ్లామర్ షోతో కుర్రాళ్లని తెగ డిస్ట్రబ్ చేస్తుంది. నభా లేటెస్ట్ ఫోటోస్ సోషల్ మీడియాలో షేర్ చేస్తూ "మార్చి కూడా ఫిబ్రవరే.. మంచి లైటింగ్ ఉంటే" అనే కొటేషన్ పెట్టింది. మొత్తానికి తన ఫాలోవర్స్ కి ఫుల్ జోష్ ఇచ్చేలా నభా చేస్తున్న ఈ షో ఆమెకు సోషల్ మీడియాలో సూపర్ ఫాలోయింగ్ ఏర్పడేలా చేస్తుందని చెప్పొచ్చు. ఇక అమ్మడి సినిమాల విషయానికి వస్తే.. లాస్ట్ ఇయర్ ప్రియదర్శితో డార్లింగ్ సినిమా చేసిన నభా నటేష్ ప్రస్తుతం నిఖిల్‌తో స్వయంభు సినిమాలో నటిస్తుంది.

# అందంతో కట్టిపడేస్తున్న రెబామోనికా

రెబా మోనికా జాన్ ఒక భారతీయ నటి, మోడల్, ఆమె తమిళ, మలయాళ చిత్రాలలో ప్రముఖంగా పని చేస్తుంది మరియు కొన్ని తెలుగు మరియు కన్నడ చిత్రాలలో పని చేసింది. తాజా సోషల్ మీడియా ఈ కోమలి షేర్ చేసిన తెగ వైరల్ అవుతున్నాయి. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందింది ఈ అందాల తార రెబ. 2022లో క్రైస్తవ సంప్రదాయంలో కుటుంబీకులు, బంధుమిత్రుల మధ్య జోమోన్ జోసెఫ్ అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ఈ వయ్యారి సినిమాలకు ముందు కొన్ని ప్రకటనలలో కనిపించింది. అందులో ధాత్రి హెయిర్ ఆయిల్ ప్రకటన చాల ప్రముఖమైనది. 2016లో జాకోబింటే స్వర్గరాజ్యం అనే మలయాళీ ఫ్యామిలీ డ్రామాతో సినీరంగ ప్రవేశం చేసింది. తర్వాత మలయాళీ, తమిళ చిత్రాల్లో కనిపించింది. 2023లో శ్రీవిష్ణుకి జోడిగా కామెడీ డ్రామా చిత్రం సామజవరగమన చిత్రంతో తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది రెబ జాన్. ఈ నెల 29న విడుదల కానున్న తెలుగు కామెడీ ఎంటర్టైనర్ మ్యాడ్ స్క్వేర్ సినిమా ఓ స్పెషల్ సాంగ్ లో కనిపించనున్న ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే విడుదలైన ఈ పాట లిరికల్ వీడియోకి ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్ వచ్చింది.



# అకీరానందన్ మొదటి సినిమాకు ఆ హీరోయిన్ అయితే బాగుంటుంది





**డిమాండ్ చేస్తున్న ఫ్యాన్స్**

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రాజకీయాలలోకి వచ్చాక సినిమాలపై ఫోకస్ తక్కువగా పెడుతున్నాడు. దీంతో పవన్ తనయుడు అకీరాని హీరోగా చూడాలని అభిమానులు అనుకుంటున్నారు. అకీరా నందన్ తొలిసినిమా ఎప్పుడు ప్రారంభం అవుతుందని కొన్నాళ్లుగా జోరుగా డిస్కషన్ జరుగుతుంది. అయితే పవన్ తన వారసుడు అకీరా నందన్‌ను అతి త్వరలో లాంచ్ చేసే పనిలో నిమగ్నమయ్యారని ఫిల్మ్ నగర్‌లో టాక్ వినిపిస్తోంది. అకీరా నందన్‌ను ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ లాంచ్ చేయనున్నట్టు సమాచారం. సూపర్ స్టార్ మహేశ్ బాబు, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్‌లను కూడా ఇండస్ట్రీకి పరిచయం చేసింది అశ్వినీ దత్ కాగా, ఇప్పుడు అకీరా నందన్ బాధ్యతలను కూడా ఆయనే తీసుకున్నారని తెలుస్తోంది. అయితే అకీరా నందన్ హీరో అయితే ఆయన సరసన నటించే కథానాయిక ఎవరు అయితే బాగుంటుందనే చర్చ కూడా మొదలైంది.. అఖీరానందన్ ఎప్పుడు ఇండస్ట్రీలోకి హీరోగా ఎంట్రీ ఇచ్చిన సరే హీరోయిన్ మాత్రం మహేష్ బాబు కూతురు సీతార అయి ఉండాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో మొదటి నుంచి పవన్ కళ్యాణ్, మహేష్ బాబు మధ్య మంచి స్నేహ బంధం ఉంది. ఈ క్రమంలో అకీరా సరసన సితారని హీరోయిన్‌గా పరిచయం చేయడానికి మహేష్ ఎలాంటి అభ్యంతరం తెలపకపోవచ్చు. మరోవైపు సితార కూడా సినీ ఇండస్ట్రీలో తన సత్తా చూపించాలని ఎంతగానో అనుకుంటుంది. మరి అకీరా-సితార జంటగా ఎవరైన సినిమా తీస్తే మాత్రం అది బ్లాక్ బస్టర్ కావడం ఖాయం. ఇది జరుగుతుందా లేదా అనేది చూడాల్సి ఉంది. కాగా,అకీరా నందన్ మొదటి సినిమాకు తమిళ దర్శకుడు విష్ణువర్ధన్ దర్శకత్వం వహించనున్నాడని గత కొద్ది రోజులుగా సినీ వర్గాల్లో చర్చ నడుస్తుంది. పవన్ కళ్యాణ్‌తో 'పంజా' సినిమాను తెరకెక్కించిన విష్ణువర్ధన్, ఇప్పుడు అకీరా నందన్‌ను లాంచ్ చేయడంకి సంబంధించి కూడా పూర్తి క్లారిటీ రావలసి ఉంది.

# ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్టు తెచ్చి తీరుతాం

## జోగురామన్న ఆదిలాబాద్‌కు చేసింది ఏమీ లేదు - ఎంపీ జి.నగేష్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి ఎయిర్‌పోర్టు తీసుకువస్తామని ఎంపీ జి.నగేష్ అన్నారు. ఎంపీ జి.నగేష్, ఆదిలాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాయల శంకర్ హామీలను మరిచి పోయి ప్రకటనలకే పరిమితమవుతున్నారన్న మాజీ మంత్రి జోగు రామన్న వాస్తవం తెలుసుకొని మాట్లాడాలని, తాము ఎన్నికలకు ముందు ఇచ్చిన మూడు హామీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. జోగు రామన్న మాటలను బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఖండించారు. తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, ఇప్పటికే కేంద్ర మంత్రులను కలిసి ఆదిలాబాద్ జిల్లాలోని పరిస్థితులను వివరించినట్టు తెలిపారు. ముఖ్యంగా ఆదిలాబాద్‌లో ఎయిర్‌ఫోర్టు ను ఎట్టి పరిస్థితుల్లోనూ సాధిస్తాం అని స్పష్టం చేశారు. సీసీఐకి ఆనాడు మూలధనం ఇవ్వక 1998లో నష్టాల్లో ఉందని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్పత్తిని ఆపేసిందని గుర్తు చేశారు. 2005, 2008లో అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీసీఐ మూతపడటానికి కారణం అయిందని విమర్శించారు. దీనిపై తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2014, 2015 లో సీసీఐని పున: ప్రారంభించేందుకు తాము అప్పటి మంత్రులైన జోగు రామన్న, ఇంద్రకరణ్ రెడ్డితో కేంద్ర మంత్రులను కలిసే ప్రయత్నం చేశాం అని తెలిపారు. అందుకు అప్పటి ప్రభుత్వం ప్రారంభానికి అనుమతిస్తామని చెప్పు తీరా వెనుకడుగు వేసిందన్నారు. ప్రస్తుతం కేంద్ర మంత్రిని రెండు సార్లు స్థానిక ఎమ్మెల్యే పాయల శంకర్‌తో కలిశాం అన్నారు. గత ఫిబ్రవరిలో సైతం కేంద్రమంత్రిని కలిశామన్నారు. సీసీఐ పున: ప్రారంభానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుకూలంగా ఉన్నందున దానికి ఒక దారిని చూపిస్తామని భరోసా ఇచ్చారు. అలాగే 2010, 2011లో రైల్వే సర్వే జరిగినా ఆర్మూర్ వయా ఆదిలాబాద్ లైన్ నిలిపి వేశారని అన్నారు. ఇదే రైల్వే లైన్‌కు ఆర్మూర్ టు ఆదిలాబాద్ వయా నిర్మల్‌కు కేసీఆర్ నాయకత్వంలో జాయింట్ వెంచర్ అగ్రిమెంట్ చేసుకోవడానికి ఇద్దరు మంత్రులను కలిసినా పట్టించుకోలేదన్నారు. అదే విధంగా బాసర టు బాధన్ కుర్తి నేషనల్ హైవే కన్వర్షన్ కోసం గడ్ చందూర్ టు ముత్కెడ్ వయా పిప్పల్కోటి వరకు డబుల్ లైన్ ఏర్పాటు జరగబోతుందని అన్నారు. స్థానిక మాజీ మంత్రి జోగు రామన్న వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. జోగురామన్న ఆదిలాబాద్ జిల్లాకు ఏం చేశారో ముందు చెప్పాలన్నారు. బీజేపీకి ప్రజల్లో పెరు గుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక జోగు రామ న్నతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు లేనిపోని ఆరో పణలు చేస్తున్నారని ఎమ్మెల్యే పాయల శంకర్ మండి పడ్డారు. గతంలో స్క్రబ్ టెండర్ వేసి పనికి రాని పాత వస్తువులను వేలం వేస్తే సీసీఐ ఫ్యాక్టరీని వేలానికి పెట్టారని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం, పార్టీ నాయకులు నగేష్, వకుళాభరణ ఆదినాథ్, లాలమున్న పాల్గొన్నారు.

# లంబడిగూడ కార్యదర్శిపై విచారణ

**బెజ్జూర్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్ మండలం లంబడగూడ గ్రామపం చాయతీ కార్యదర్శి మడిశెట్టి శ్రీనివాస్‌పై బుధవారం లంబడి కూడా గ్రామపంచాయతీ కార్యాలయంలో కాగజ్‌నగర్ డీఎల్పీవో ఉమర్ హుస్సేన్ విచారణ జరిపారు. లంబడి గూడా కార్యదర్శి మడిశెట్టి శ్రీనివాస్ గ్రామపంచా యతీలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటి నెంబర్లకు పర్మిషన్ కోసం డబ్బులు అడుగుతున్నారని ఆరోపణలపై విచారణ జరిపినట్లు ఆయన తెలిపారు. లంబడి కూడా గ్రామంలో బాధితుల నుంచి రాతపూర్వకంగా ఫిర్యాదులను తీసుకున్నట్లు డిఎల్పీఓ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యదర్శిపై విచారణ చేసినట్లు తెలిపారు. నివేదికను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట బెజ్జూర్ ఎంపీ శంకర్ ఉన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ

# పథకాల అమలే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సరైన విధంగా అమలు చేయడమే తమ లక్ష్యమని దీనికోసం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి అయిన సందర్భంగా కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించేందుకు ప్రత్యేకంగా శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు. వసతి గృహాల్లో రాత్రి బసచేయడం వల్ల విద్యార్థుల మంచి చెడులు తెలుసుకోవడం సంతృప్తిని ఇచ్చిందన్నారు. జిల్లాలో నీటిసమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో జనవరి మాసం నుండి ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో విద్యుత్ సమస్య లేకుండా ముందస్తు కార్యాచరణలో భాగంగా ట్రాన్స్ఫార్మర్లు మార్చడంతో పాటు విద్యుత్తు లైన్లను సరిచేయడం జరుగుతుందని తెలిపారు. ఏడాదికాలం పాటు జిల్లాలో పని చేయడం వల్ల ఈ ప్రాంతంలో ఎంతో నేర్చుకోవడం జరిగిందని రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయిలో అందించేందుకు సంబంధిత శాఖల ద్వారా లక్ష్యాలను చేరవేసేందుకు తగు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం జర్నలిస్టులు సన్మానించారు.

## ఇందిరమ్మ ఇళ్లపై సంబంధిత

# అధికారులతో కలెక్టర్ సమీక్ష



**ఆదిలాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇళ్లపై సంబంధిత మండలాల అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా సమీక్ష నిర్వహించారు. 17 మండలాల్లోని 17 గ్రామ పంచాయితీలలో ఎంపికైన 2148 ఇండ్లకు మార్కింగ్‌ను వేగవంతం పూర్తి చేయాలన్నారు. మిగిలిన అన్ని గ్రామాలలోని ఇండ్లకు సంబందించిన వెరిఫికేషన్ ప్రక్రియను మార్చి 7లోగా పూర్తిచేసి నివేదిక సమర్పించాలన్నారు. ఇల్లు కట్టుకోవాలనుకునే వారి జాబితాను ఎంపీడీఓలు సిద్ధం చేయాలన్నారు.

# విద్యార్థులు క్రీడానైపుణ్యం ప్రదర్శించాలి

**ముథోల్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు క్రీడా నైపుణ్యం ప్రదర్శించాలని ఆర్జీయూకేటీ వైస్ చాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ అన్నారు. మంగళవారం బాసర ఆర్జీయూకేటీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అథ్లెటిక్స్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ డేలో భాగంగా 30 అథ్లెటిక్స్ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో రణధీర్ సాగి, స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, పీడీలు రవికిరణ్, శ్యాంబాబు, పీఈటీలు రఘువీర్, వసంత, స్వప్న పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ వైద్యం

# సద్వినియోగం చేసుకోవాలి

## రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్

**ఆదిలాబాద్, మార్చి 5 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన అనుభవజ్ఞులైన వైద్యుల ద్వారా మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని జిల్లా ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తెలియజేశారు. వివిధ రకాల క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఎందరో మంది బాధితు లకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అరుదైన, మెరుగైన శస్త్ర చికిత్సల ద్వారా చికిత్సను అందించి వారి ప్రాణాలను కా పాడడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలోని తలమడుగు, బజార్హత్నూర్, నార్నూర్ మండలాలకు చెందిన జాదవ్ మీనాక్షి, పోచక్క నాందేవ్ ముగ్గురు క్యాన్సర్ బాధ్యులకు విజయవంతంగా శస్త్ర చికిత్స చేసిన సందర్భంగా బుధవారం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్ శ్రీకాంత్ తో పాటు న్యూరాలజిస్ట్ విజయమోహన్ మరి కొంతమంది ప్రత్యేక స్పెషలిస్టుల ద్వారా వివిధ రకాలైన వ్యాధులకు, క్యాన్సర్ కు విజయవంతంగా చికిత్సలు అందించి ప్రజల ప్రాణాలను నిలబెట్టడం జరుగుతుందని అన్నారు. రూ.10 లక్షలు ఖర్చు అయ్యే క్యాన్సర్ వ్యాధి క్షేత్ర చికిత్సలను రిమ్స్ సూపర్ స్పెషాలిటీలో ఉచితంగా చేయడం జరుగుతుందని, ఇలాం టి అవకాశాలను జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావే శంలో వైద్యులు సత్యనారాయణ, సంపత్ రావు, బండారు నరేందర్, దేవదాస్ తదితర వైద్యులు ఉన్నారు.




విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు,
మండలాల వారిగా విలేకరు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY